# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 125 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 2 జనవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## తిరుమలలో పెరిగిన రద్దీ

### మూడోరోజూ కొనసాగిన వైకుంఠ దర్శనాలు

**తిరుమల, జనవరి 1 (నమస్తే ఉదయం)**

తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. అలిపిరి వద్ద వాహనాలు రద్దీగా మారాయి. కొత్త సంవత్సరం కావడంతో కొండపైకి వేలాదిగా భక్తులు తరలిచ్చారు. శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు టీటీడీ తెలిపింది.

### ఒక్క ప్రమాదం కూడా లేకుండా..

## ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు

**హైదరాబాద్, జనవరి 1 (నమస్తే ఉదయం)**



భాగ్యనగరం 2026 నూతన సంవత్సరానికి ప్రశాంతంగా, సురక్షితంగా స్వాగతం పలికింది. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా నగరంలో ఎలాంటి పెద్ద ప్రమాదాలు గానీ, డ్రంకెన్ డ్రైవ్ ఘటనలు గానీ నమోదు కాకపోవడం విశేషం. పోలీసుల పటిష్ఠమైన చర్యలు, ప్రజల్లో పెరిగిన అవగాహన, వారి సహకారంతోనే ఇది సాధ్యమైందని నగర అధికారులు ప్రకటించారు. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ పోలీసులు డిసెంబర్ 24, 2025 నుంచే ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా న్యూ ఇయర్ ఈవ్ రోజున నగరం మొత్తంలో 100కు పైగా ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానం అవలంబించారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు చేపట్టారు.

## నూతన సంవత్సర జోష్ మరింత కిక్కు

### భారీగా సాగిన మద్యం అమ్మకాలు.. డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

**హైదరాబాద్, జనవరి 1 (నమస్తే ఉదయం)**



రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది.

### కేసీఆర్ ఒక్క సంతకం..

# తెలంగాణకు శాపం

- మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు: సీఎం రేవంత్ రెడ్డి
- రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్
- గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ
- కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్
- 'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం
- జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం



**హైదరాబాద్, జనవరి 1 (నమస్తే ఉదయం)**

తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

"ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు.

"ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు. వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో

..మిగతా 2లో



### తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం

# సంస్కారహీనం

### సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్

### రేవంత్ అబద్ధాలు, అజ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శ

**హైదరాబాద్, జనవరి 1 (నమస్తే ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఆయనేనని ఘాటుగా విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. నదీ జలాల పంపకాలు, ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి

కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. బచావత్, బ్రిజేష్ ట్రిబ్యునల్ల మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి సీఎంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీళ్లు-నిజాలు కార్యక్రమంలో కేసీఆర్, హరీశ్ రావులపై తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ తెలంగాణకు ఎంత మేలు చేశారో, కృష్ణా జలాల పునఃపంపిణీ సాధించి అంతే మేలు చేశారని, ఆయనను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మేయడమేనని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. సభకు వస్తే కేసీఆర్‌ను అవమానించబోమని చెబుతూనే, మరోవైపు ఆయనను ముంబై ఉగ్రవాది కసబ్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి సంస్కారహీనతకు నిదర్శనమని హరీశ్ రావు మండిపడ్డారు.




## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

### ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్

### కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

**హైదరాబాద్, జనవరి 1 (నమస్తే ఉదయం) :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి

..మిగతా 2లో

### రికార్డు స్థాయిలో

## జీఎస్టీ ఆదాయం

### 2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు




**న్యూఢిల్లీ, జనవరి 1 (నమస్తే ఉదయం)**

దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ ద్వారా అత్యధికంగా రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి.

## వాహనదారులకు భారీ ఊరట

### ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త...

### కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్ఏఐ

### ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జనవరి 1 (నమస్తే ఉదయం)**

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది. ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది. కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని స్పష్టం చేసింది.



# గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకం

**జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్**

**జనగామ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా వల్లాల మల్లేశం ఏకగ్రీవ ఎన్నిక**



జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01 (నమస్తే ఉదయం) : గ్రామ పంచాయతీ ల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా (డీసీసీ) అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ అన్నారు. గురువారం జనగామ మండల సర్పంచ్ల ఫోరం ఎన్నికలు, జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జనగామ మండలంలోని కాంగ్రెస్ పార్టీ గెలిచినా గ్రామాల సర్పంచ్‌ల మద్దతుతో ఎర్రగొల్ల పహాడ్ గ్రామ సర్పంచ్ చిర్ర సత్య నారాయణ రెడ్డిని గౌరవ అధ్యక్షునిగా, పెద్దరాంచర్ల గ్రామ సర్పంచ్ వల్లాల మల్లేశంని జనగామ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా రామావత్ శ్రీకాంత్, గనిపాక వనిత, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి అలేఖ్య, కార్యదర్శిగా పర్ష రాములు, కోశాధికారిగా కర్ల పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమన్నారు. గ్రామాలలో ప్రజల నమ్మకంతో ఎన్నికైన సర్పంచ్‌లు ఐక్యతతో ముందుకు సాగితే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామ స్వరాజ్యానికి, స్థానిక పాలన బలోపేతానికి కట్టుబడి ఉందని, సర్పంచ్ల ఫోరం ద్వారా గ్రామాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఐక్యతతో పని చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఫోరం ద్వారా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ ఎన్నికలో సర్పంచ్లు జన్నేపల్లి జనార్ధన్ (ఓబుల్ కేశ్వాపూర్), పర్ష రాములు (మరిగడి), కర్ల పద్మ రెడ్డి (చౌడారం), స్వరూప (మరిగడి జి తండా), గనిపాక వనిత (శామీర్ పేట), తోటపల్లి రాజేశ్వరి (గోపిరాజుపల్లి), నర్సింహ (ఎర్ర గొల్లపహాడ్ వై తండా), రామావత్ శ్రీకాంత్ (ఎర్రకుంట తండా), అలేఖ్య (వెంకిర్యాల), దాసరి అనూష (గానుగుపహాడ్) లు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జనగామ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, దూడల సిద్ధయ్య గౌడ్, ఎర్రగొల్లపహాడ్ మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం, దూసరి ఉప్పలయ్య, గుండా శ్రీధర్ రెడ్డి, తోటపల్లి రాజిరెడ్డి, సింగారి రవీందర్, లింగాల వెంకట్ రెడ్డి, వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సర్పంచ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు



కొత్తకోట, జనవరి 1(నమస్తే ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా వనపర్తి పట్టణంలోనితిరుమలయ్య గట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నాను అన్నారు. గ్రామ ప్రజలు తన పట్ల ఎంతో విశ్వాసంతో ఓటు వేసి గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు.




## కేవీఆర్ స్కూల్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పటాన్ చెరు, జనవరి 1 (నమస్తే ఉదయం): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం కెవిఆర్ పాఠశాలపై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు కొత్వాల్ హరికృష్ణా రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ క్యాలెండర్ విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణ, లక్ష్య సాధనలో మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సరం విద్యార్థులకు కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, ఉత్తమ భవిష్యత్తును అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నూతన సంవత్సరం వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ను సన్మానిస్తున్న క్రైస్తవ సోదరులు

## నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు, జనవరి 1 (నమస్తే ఉదయం): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముత్తంగి డివిజన్ పాటి గ్రామ పరిధిలో ఉన్న మరనాత హీలింగ్ టెంపుల్ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పరమత సహనం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ రద్దు నిర్ణయానికి వ్యతిరేకంగా నేడు బొల్లారంలో బిఆర్ఎస్ పార్టీ నిరసన

**నిరసనకు పిలుపునిచ్చిన కొలన్ బాల్ రెడ్డి**



పటాన్ చెరు, జనవరి 1 (నమస్తే ఉదయం): బొల్లారం డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను రద్దు చేసి అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిన్నారం మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 2వతేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు బొల్లారంలో జరగనున్న నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ ను రద్దు చేసి అమీన్ పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోకి చేర్చడాన్ని ఖండిస్తూ బొల్లారం జీహెచ్ఎంసీ 272 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సమీపంలో నిరసన కార్యక్రమం లో బొల్లారం బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, వివిధ విభాగాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయ వంతం చెయ్యాలని ఆయన కోరారు.



రోడ్డు ప్రమాదాల నివారణ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, ఆర్టీఓ

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం - రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**రోడ్ భద్రత నియామలను తప్పక పాటించాలి**

**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల లో విస్తృత అవగాహన కల్పించండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01(నమస్తే ఉదయం): జనవరి నెల లో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్ ని గురువారం తన ఛాంబర్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం - రోడ్డు ప్రమాదాలను నివారిద్దామన్నారు. 1 జనవరి. 2026 నుండి 31 జనవరి 2026 వరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఏంఈఓ లు, సిహెచ్ఎం లు సిఆర్పిలు వారి పాఠశాల సందర్శనలో ఈ ప్రత్యేక కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమాల డిజిటల్ డాకుమెంటేషన్ ను రూపొందించి వాట్సాప్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. రోడ్ ప్రమాదాలను నివారించెందుకు నిబంధనల విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు భద్రత నిబంధనలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



టీఎన్జీఓ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

## టిఎన్జీఓ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా ఉండాలి

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**టిఎన్జిఓల జనగామ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01 (నమస్తే ఉదయం) : టిఎన్జీఓ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా ఉండాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జనగామ జిల్లా టిఎన్జీఓఎస్ యూనియన్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఖాజ షరీఫ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ టిఎన్జీఓఎస్ ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓఎస్ జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేరవరం ప్రభాకర్, అసోసియేట్ అధ్యక్షులు రాజనరసయ్య, కోశాధికారి హాఫీజ్, ఉపాధ్యక్షులు చింత రాంనరసయ్య, సంపత్, ఉప్పలయ్య, స్టెల్లా, జ్యోతి, నాగార్జున, శ్రీధర్ బాబు, యాకుబ్ పాషా, యశోద, అరుణ, పర్శరాములు, రమేష్, భాగ్య లక్ష్మి, చేరాలు, అబ్బ సాయిలు, సుజాత, రాజేష్, మహేందర్, యాదగిరి, మహేష్, చాజు, స్వరూప అంగన్వాడీ అధ్యక్షులు, శంకర్, శ్రీకాంత్, లావణ్య, స్వర్ణ, నోరుద్దీన్,అన్వర్ అలీ, అరుణ లక్ష్మి, శారద, శ్రీనివాస్, ఫయాజ్ ఉద్దీన్, బిక్షపతి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

పటాన్ చెరు, జనవరి 1 (నమస్తే ఉదయం): కొత్త సంవత్సరం 2026 ప్రారంభమైన సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావును పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ఆదర్శ్ రెడ్డి,కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సోమిరెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి,ఐలాపూర్ మాణిక్ యాదవ్ ల ఆధ్వర్యంలో పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న హరీష్ రావు పార్టీ ,తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు.



## టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి1(నమస్తే ఉదయం) తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్‌అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ అసోసియేషన్(టీజీటీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం గద్వాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, జనరల్ సెక్రటరీ కె. అజిత్ కుమార్, టీజీటీఏ జిల్లా అధ్యక్షుడు వీరభద్రప్ప, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి1(నమస్తే ఉదయం)నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ , జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణను కలిసి పుష్ప గుచ్ఛాలు , మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది, వారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అయిజ తహసీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో డీటీ,ఆర్ఐలు, సిబ్బంది జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు పూలబొక్కె అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అందరు ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధితో జీవనం సాగించాలని, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఆకాంక్షించారు.



కలెక్టర్ కు పెన్నులు అందచేస్తున్న ఎక్సైజ్, ప్రొహిబిషన్ జిల్లా అధికారి అనిత



కలెక్టర్‌కు నూతన శుభాకాంక్షలు తెలిపిన డిసిపి రాజమహేంద్ర నాయక్

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01(నమస్తే ఉదయం): జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం తెలియజేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ని కలిసి పేద విద్యార్థులకు అవసరమగు వస్తువులను కలెక్టర్ కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఎమ్మెల్యే పల్లాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉల్లెంగుల సందీప్



ఎమ్మెల్యే పల్లాను కలిసిన సందీప్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01(నమస్తే ఉదయం): జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, జనగామ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పూల మొక్కను అందచేశారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా జరిగిన 2026 నూతన సంవత్సర వేడుకలు

రాజేంద్రనగర్ ( బండ్లగూడ), జనవరి 1(నమస్తే ఉదయం) రాజ బహుదూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ లో 2026 ఆంగ్ల నూతన సంవత్సర ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2025 లో దాదాపు 12 వేలమంది అధికారులకు ఇన్ సర్వీస్ శిక్షణ ఇవ్వటంలో అకాడమీ లోని ప్రతి ఒక్కరి కృషి ఉన్నదని కొనియాడుతూ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో అకాడమీని దేశంలో గొప్ప శిక్షణా సంస్థగా నిలపాలని కోరారు.అలానే పరిశుభ్రతపై మాట్లాడుతూ.. అకాడమీ లోనీ క్వార్టర్స్ లో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ నిర్వహించి ఎల్లప్పుడూ క్లీనింగ్,గ్రీనింగ్ కాపాడాలని అధికారులకు సూచించారు. భారత దేశంలో తెలంగాణ పోలీస్ అకాడమీఉన్నతమైన శిక్షణా సంస్థ గా నిలవటానికి కారణం అకాడమి అధికారులు, సిబ్బంది కలిసి పని చేయడమేనని కొనియాడారు.ఈసందర్భంగా అధికారులు, సిబ్బంది కలిసి



అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పుష్ప గుచ్చం అందజేస్తున్న పోలీస్ అధికారులు

మేడంకు పుష్ప గుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయ వంతం కావటానికి డైరెక్టర్ మరియు ఇతర అధికారుల , సిబ్బంది కృషిని తెలియచేస్తూ వారికి డి ఎస్ పి ఆదూరి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ శ్రీమతి అభిలాష బిస్త్ ఐపీఎస్ తోపాటు డిప్యూటీ డైరెక్టర్ లు డాక్టర్ చేతన ఐ పి ఎస్,డి మురళీధర్



అకాడమీలో నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్, అధికారులు

ఐ పి ఎస్,జి కవిత,వెంకటేశ్వర్లు, కె ఆర్ కె ప్రసాద్, మధుకర్ స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకట్రావ్,భరత్,రమణ,శ్రీనివాసరెడ్డి,నాగేశ్వరరావు,నరహరి, శ్రీమతి ధనజ, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి,ఇతర ఇండోర్ , ఔట్డోర్ అధికారులు పాల్గొని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.



నూతన సంవత్సరం సందర్భంగా కేకు కట్ చేసి జాయింట్ సీపీకి కేకు తినిపిస్తున్న సీపీ రమేష్.

## సైబరాబాద్ సీపీఓలో నూతన సంవత్సరం వేడుకలు

### ప్రజలు సిబ్బంది సహకారంతోనే ప్రశాంతంగా వేడుకలు

### సైబరాబాద్ సీపీ డాక్టర్ రమేష్

శేరిలింగంపల్లి : జనవరి 1, ( నమస్తే ఉదయం) ప్రజలు పోలీసు అధికారులు సిబ్బంది సహకరించడం వలనే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగారని సైబరాబాద్ సీపీ డాక్టర్ రమేష్ అభిప్రాయం పడ్డారు. సైబరాబాద్ సీపీఓలో నూతన సంవత్సరం వేడుకలను పోలీసు సిబ్బంది అధికారుల మధ్య ఘనంగా జరుపుకన్నారు. వేడుకలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రజలకు సిబ్బంది ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్బంగా ప్రజలకు సిబ్బందికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన సమావేశ మందిరంలో కేక్ కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించిన సిబ్బందినిసీపీ అభినందించారు. పోలీస్ సిబ్బంది అంకితభావంతో పోలీసు విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ జగరావు భూపాల్ మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్ మాదాపూర్ డీసీపీ రితిరాజ్, క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, విమెన్ ఽ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


మల్లమ్మ, యాదమ్మలను సన్మానిస్తున్న పోలీస్ అధికారులు

## రాష్ట్ర పోలీస్ అకాడమీలో పనిచేసిన మల్లమ్మ, వి.యాదమ్మలకు పదవీవిరమణ సత్కారం

రాజేంద్రనగర్ (బండ్లగూడ), జనవరి 1(నమస్తే ఉదయం) తెలంగాణ పోలీస్ అకాడమీ లో జనరల్ డ్యూటీలో దాదాపు 30 ఏళ్లుగా పనిచేసి రిటైర్ అయిన బి.మల్లమ్మ,వి యాదమ్మ లు పదవి విరమణ చేశారు. పదవి విరమణ చేసిన మల్లమ్మ, యాదమ్మలు చేసిన సేవలను కొనియాడుతూ వారిని అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ అడ్మిన్ కే ఆర్ కె ప్రసాద్ ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపకాలను బహుకరించారు. డి డి తో పాటు అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మహేష్,జూనియర్ ఆఫీసర్ మెస్ ఇంచార్జి ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి , తోటి ఉద్యోగులు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మేడ్చల్ నియోజక వర్గం ) జనవరి 01 ( నమస్తే ఉదయం ):- రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరువ కావాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కోత కూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డిలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వజ్రేష్ యాదవ్ తో పాటు మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మెన్ శరత్ చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

### యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ వేడుకలు

### ఐటీ కారిడార్ లో ఫ్రీ షటిల్ బస్ సర్వీసులు

శేరిలింగంపల్లి :జనవరి 1 (నమస్తే ఉదయం) సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. ఏలాంటి ప్రమాదాలు లేకుండా యాక్సిడెంట్ ఫ్రీగా ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసుల


డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు నిరంతర నిఘా క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా ప్రజలు జరుపుకున్నారు. నూతన సంవత్సరం వేడుకలలో పాల్గొన్న ఐటీ కారిడార్ మహిళ ఉద్యోగల కోసం ఫ్రీ షెటిల్ బసులు నడిపారు. డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సందర్భంగా సైబరాబాద్ సీపీయం. రమేష్ తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) గజరావు భూపాల్ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ విభాగాలకు చెందిన డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం నిబంధనల కట్టుదిట్టమైన అమలు ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు చేపట్టారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ పోలీసులు 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 928 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా సైబరాబాద్ పరిధిలో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులసమన్వయంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఉచిత షటిల్ సేవలను ఏర్పాటు చేశారు. సమీప మెట్రో స్టేషన్లు నిర్దేశిత క్యాబ్ పికప్ పాయింట్లు ఏర్పాటు చేయడంతో వేడుకల ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా తగ్గింది. ఫలితంగా కీలక రహదారి మార్గాల్లో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై జీరో టాలరెన్స్ విధానంలో భాగంగా ప్రత్యేక దృష్టితో డ్రంక్ డ్రైవింగ్ చర్యలు ఏడాది పొడవునా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు పోలీసులు కోరారు.


మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసిన నాగారం బిఆర్ఎస్ నాయకులు

## రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం: టి శ్రీధర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఐదవ డివిజన్ నాగారం ) జనవరి 01 ( నమస్తే ఉదయం) రాబోవు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని బిఆర్ఎస్ నాగారం నాయకులు టి శ్రీధర్ అన్నారు. గురువారం 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నాగారం ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. శ్రీధర్, అనంత్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, పాషా, సంపత్, విఘ్నేష్, మల్లేష్, గాంధీ, మల్లారెడ్డి, సాయినాథ్ గౌడ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా టి శ్రీధర్ మాట్లాడుతూ... రాబోవు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో నాగారం ఐదో డివిజన్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని శ్రీ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, జనవరి 1 (నమస్తే ఉదయం) నూతన సంవత్సర శుభ సందర్భంగా బి ఎస్ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని, గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు ని రామకృష్ణ వెలేార్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా ప్రజల సేవకునిగా ఉండి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాండవ కృష్ణ, జి ప్రసాద్, రవి కిరణ్, శ్రీధర్ రావు, సూర్యనారాయణ, నాని తదితరులు ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా వివిధ ప్రభుత్వ అధికారులకు, పత్రిక సోదరులకు, కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు పేరుపేరునా జనంపల్లి పురేందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 1 (నమస్తే ఉదయం) నూతన సంవత్సర శుభ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి,




పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రమేష్ శాలువాతో సీఎం ని సన్మానించారు. ఈ సంవత్సరం పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా బాగుండాలని పేద ప్రజలకు అన్ని రకాల సేవలు సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందాలని నేతలు ఆకాంక్షించారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, జనవరి 1(నమస్తే ఉదయం)**

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరు ప్రాజెక్టులో పెద్దపూర్ నుంచి సింగపూర్ వరకు ఉన్న 1600 ఎంఎం డయా ఫేజ్ - 3 మెయిన్ పైప్‌లైన్‌లో భారీ లీకేజీలను అరికట్టడానికి అత్యవసర మరమ్మత్తు




పనులు చేపట్టనున్నారు.దీనితో పాటు, టిఎస్ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో 132కేవీ కంది సబ్‌స్టేషన్ వద్ద పెద్దపూర్ ఫీడర్‌కు సంబంధించి ఏంఆర్ టి టెస్టింగ్, హాట్ లైన్ రిమార్క్స్ లతో పాటు సాధారణ నిర్వహణ పనులు నిర్వహించనున్నారు. ఈ పనులు ఈ నెల మూడో తేదీ నుండి ( శనివారం) ఉదయం 10 గంటల నుంచి 4 తేదీ 04 తెల్లవారుజామున 4 గంటలకు చేపడతారు. దీంతో 18 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

1. ఓ అండ్ ఎం డివిజన్ 15 : మలేషియన్ టౌన్‌షిప్, మాదాపూర్, కొండాపూర్, డోయెన్స్ సెక్షన్, మాదాపూర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (×ాదీ). 2. ఓ అండ్ ఎం డివిజన్ 9 : భరత్ నగర్, మూసాపేట సెక్షన్, గాయత్రీ నగర్ సెక్షన్, బాలానగర్ సెక్షన్, కేపిహెచ్ బి కొంత భాగం, బాలాజీ నగర్ సెక్షన్ కొంత భాగం. 3. ఓ అండ్ ఎం డివిజన్ 6 : ఫతేనగర్. 4. ఓ అండ్ ఎం డివిజన్ 17 : గోపాల్ నగర్, హఫీజ్‌పేట్ సెక్షన్, మయూరి నగర్ మరియు మియాపూర్ సెక్షన్. 5. ఓ అండ్ ఎం డివిజన్ 22: ప్రగతినగర్ సెక్షన్,మైటాస్. 6. ట్రాన్స్‌మిషన్ డివిజన్ 2:బిబీహెచ్ఈఎల్, ఎం ఐ జి × ఽ ××, రైల్ విహార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, చందానగర్ ప్రాంతాలలో ఏర్పడనున్న అంతరాయం ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## ప్రధాన చర్చికి బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం. పాస్టర్ వేణుగోపాల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 01 ( నమస్తే ఉదయం):- అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలోని ప్రధాన చర్చికి బస్సు సౌకర్యం కల్పిచంట అభినందనీయమని పాస్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం పవర్ ప్రేయర్ చర్చ్ వెంకటాపురం బ్రాంచ్ వారి




నాగిరెడ్డి గూడ లో ఉన్న ప్రధాన చర్చ్ వరకు రవాణా సదుపాయం కల్పించిన అల్వాల్ రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ తోట దేశమంత రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వేణుగోపాల్ ( బబ్లు ) మాట్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ చర్చి వారికి దేశమంత రెడ్డి తన వంతు సహాయ సహకారం అందజేసినందుకు వారిని ఘనంగా సత్కరించినట్లు చెప్పారు..ఈ కార్యక్రమంలో వేణుగోపాల్( బబ్లు) పాస్టర్ శశి, సిస్టర్ ప్రేమ, సిస్టర్ శారద, రమేష్, సురేష్, శ్యామ్, రోహన్ ,రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో అందరికీ మంచే జరగాలి: బి ఎన్ రమేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 01 ( నమస్తే ఉదయం ) అల్వాల్ సర్కిల్ ప్రజలకు నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని సుభాష్ చంద్రబోస్ స్మశాన వాటిక కమిటీ సభ్యులు బి ఎన్ రమేష్ అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ స్మశాన వాటిక కమిటీ సభ్యులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర రావు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటిక అభివృద్ధికి హరితహారం కల్పించేందుకు సందర్శించాలని ఆయన ను కోరామని అన్నారు. డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరరావు సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిశీలిస్తానని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి ఎన్ రమేష్, బి శ్రీనివాస్, టిబి తులసి రామ్, రమేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733